**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.04-06-2017.**

# కేవలం గంటలో రాబరీ కేసులు దొంగలను పట్టుకున్న డయల్ 100 కాల్

ది.03.06.2017న అర్థరాత్రి అనగా ది.04.06.2017న సుమారు 2 గంటల ప్రాంతంలో విజయవాడ డయల్ 100కు ఒక వ్యక్తి ఫోన్ చేసి ముగ్గురు గుర్తుతెలియని యువకులు వారిని కొట్టి అతని వద్ద ఉన్న నగదు మరియు సెల్ ఫోన్ లాక్కొని పారిపోయినట్లు చెప్పగానే కంట్రోల్ రూం సిబ్బంది వెంటనే వైర్‌లెస్ సెట్ ద్వారా వన్‌టౌన్ పోలీసులకు తెలుపగా కేవలం గంటలో వన్‌టౌన్ బ్లూకోల్ట్స్ సిబ్బంది వారిని అదుపులోనికి తీసుకోవడం జరిగింది.

వివరాల్లోకి వెళితే..... విజయవాడ వన్‌టౌన్ సమీపంలోని ఒక ఫంక్షన్ హాలులో వారి ఫంక్షన్ నిమిత్తం అర్థరాత్రి సమయంలో దుర్గారావు అనే వ్యక్తి ఆ ఫంక్షన్ హాల్ సమీపంలో ఉండగా ముగ్గురు యువకులు 1) గండికోట రమేష్ (19సం॥), 2) వేల్పూరి వంశీ (20సం॥) మరియు 3) గుర్రం నరేంద్ర (20సం॥) ముగ్గురు వ్యక్తులు కావాలని అతని వద్దకు చేరుకుని దుర్గారావును అడ్డగించి చేతులతో కొట్టి అతని వద్ద ఉన్న నగదును మరియు సెల్‌ఫోనును లాక్కొని పారిపోయారు.

వెంటనే తేరుకున్న దుర్గారావు డయల్ 100కు ఫోన్ ద్వారా విషయాన్ని తెలుపగా వెంటనే కంట్రోల్ రూం సిబ్బంది వైర్‌లెస్ సెట్ ద్వారా వన్‌టౌన్ పోలీసులకు మరియు బ్లూకోల్ట్ సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలను సేకరించి డయల్ 100కు ఫోన్ వచ్చిన కేవలం గంటలోనే నిందితులను గుర్తించి అదుపులోనికి తీసుకోవడం జరిగింది.

---xx---